dctelugu.com

# డిస్ట్రిక్ కాలమ్

జిల్లాల వార్తావాహిని

e-PAPER

కరీంనగర్ | 02 శుక్రవారం, అక్టోబర్ 2026









KARIMNAGAR TOWN GOLD, SILVER & JEWELLERY MERCHANTS WELFARE ASSOCIATION

Karimnagar - 505 001, Telangana.

కరీంనగర్ టౌన్ గోల్డ్, సిల్వర్ & జువెల్లరీ మర్చంట్ వెల్ఫేర్ అసోసియేషన్

(రి.నెం. 2/2010)

Please Scan Every Month to Pay Membership Fee

తేది : 1 OCT 2026

సమయం : మధ్యాహ్నం 12-00

| వస్తువు | తులం ధర | 10 గ్రాముల ధర |
| --- | --- | --- |
| బంగారం ధర 999 | 176010 | 150900 |
| వెండి ధర 999 | 2660 | 2280 |
| ఆర్నమెంట్ ధర (+) చార్జీలు అదనం | | 140340 |

ధరలు ఎప్పటికప్పుడు మారును, కావున గమనించగలరు.

# ఈ నెల 4న కరీంనగర్‌కు అమిత్ షా:

- **'ప్రతిమ' సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొననున్న కేంద్ర హోంమంత్రి**
- **ప్రతిమ డీమ్డ్ వర్సిటీ శంకుస్థాపన, పైలాన్ ఆవిష్కరణ**
- **కరీంనగర్‌లో ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్**



**కరీంనగర్:**
కరీంనగర్‌లోని ప్రతిమ మెడికల్ కళాశాల స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 4న నిర్వహించనున్న సిల్వర్ జూబ్లీ ఉత్సవాలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హాజరుకానున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రతిమ డీమ్డ్ యూనివర్సిటీ నూతన భవన నిర్మాణానికి ఆయన భూమిపూజ చేయడంతో పాటు ప్రత్యేక పైలాన్‌ను ఆవిష్కరించనున్నారు.

### ఏర్పాట్లను సమీక్షించిన బండి సంజయ్:

కేంద్ర హోంమంత్రి రాక నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రతిమ వైద్య కళాశాలను సందర్శించి భద్రత, పర్యటన ఏర్పాట్లను సమీక్షించారు. నగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, ప్రతిమ యాజమాన్య ప్రతినిధులు బోయినపల్లి శ్రీనివాసరావు, చెన్నమనేని వికాస్ రావు, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావులతో కలిసి హెలిప్యాడ్, సభా స్థలి, ఫోటో ఎగ్జిబిషన్ ప్రాంగణాలను పరిశీలించారు.

### 25 ఏళ్లనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ...

ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. పాతికేళ్ల క్రితం ఈ కళాశాల ప్రారంభోత్సవానికి నాటి కేంద్ర హోంమంత్రి ఎల్‌కే అద్వానీ, ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర సహాయ మంత్రి సీహెచ్ విద్యాసాగర్ రావు హాజరైన విషయాన్ని గుర్తుచేశారు. ఇప్పుడు సిల్వర్ జూబ్లీ ఉత్సవాలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా విచ్చేసి, డీమ్డ్ వర్సిటీ పైలాన్ ఆవిష్కరణ, భవన శంకుస్థాపనతో పాటు ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తారని, అనంతరం వైద్య విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తారని వివరించారు.

### అమిత్ షా పర్యటన పూర్తి షెడ్యూల్:

- ఈ నెల 3 (రాత్రి 9:00 గంటలకు): హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయం చేరుకుని, రాత్రి గ్రాండ్ కాకతీయ హోటల్‌లో బస చేస్తారు.
- ఈ నెల 4 (ఉదయం 11:00 గంటలకు): హెలికాప్టర్‌లో మెదక్ జిల్లా తూప్రాన్ వెళ్లి 'సబర్ డెయిరీ ప్రొడక్ట్స్' మిల్క్ ప్లాంట్‌ను ప్రారంభిస్తారు.
- ఈ నెల 4 (మధ్యాహ్నం 2:00 గంటలకు): తూప్రాన్ నుండి హెలికాప్టర్‌లో కరీంనగర్ ప్రతిమ మెడికల్ కాలేజీకి చేరుకుని సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొంటారు.
- ఈ నెల 4 (సాయంత్రం 4:30 గంటలకు): కార్యక్రమం ముగిసిన అనంతరం తిరిగి హైదరాబాద్‌కు తిరుగుపయనం అవుతారు.

# హ్యాండ్‌బాల్‌లో కోరా పాఠశాల విద్యార్థుల ఘనత..

- **ముగ్గురు రాష్ట్ర స్థాయికి ఎంపిక**
- **విజేతలను ఘనంగా సత్కరించిన పాఠశాల యాజమాన్యం**

**కరీంనగర్:**
కరీంనగర్‌లోని అంబేద్కర్ మైదానంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) హ్యాండ్‌బాల్ టోర్నమెంట్‌లో కోరా ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో ప్రతిభ చాటి ముగ్గురు క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు.

### రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులు:

అండర్-14 విభాగం: జె. బంధన్

అండర్-17 విభాగం: ఇ. పూజిత, ఎన్. మునీషా

### పాఠశాల యాజమాన్యం అభినందనలు:




రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రామ్ రెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డిలు ప్రత్యేకంగా అభినందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. రాబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఇదే విధమైన ప్రతిభను ప్రదర్శించి మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థుల విజయంతో పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. పిల్లలను చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొనియాడింది.

dctelugu.com
డిస్ట్రిక్ కాలమ్
జిల్లాల వార్తావాహిని
e-PAPER

కరీంనగర్ | 02 శుక్రవారం, అక్టోబర్ 2026




# వెలిచాలలో 'స్వచ్ఛతా హి సేవా'..

# 9వ వార్డులో పారిశుద్ధ్య శ్రమదానం

- 'ఏక్ దిన్ -- ఏక్ గంట -- ఏక్ సాత్' పిలుపుతో పారిశుద్ధ్య పనులు
- సందడిగా సాగిన మహిళలు, యువకుల టగ్ ఆఫ్ వార్ పోటీలు



**వెలిచాల:**

పరిశుద్ధ వెలిచాల లక్ష్యంగా వెలిచాల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గురువారం 13వ శ్రమదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 'స్వచ్ఛతా హి సేవా' కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని 9వ వార్డు పోచమ్మవాడలో "ఏక్ దిన్ -- ఏక్ గంట -- ఏక్ సాత్" పేరిట ఈ పారిశుద్ధ్య కార్యక్రమాన్ని చేపట్టారు.

**శ్రమదానంలో భాగస్వాములైన గ్రామస్థులు:**

మన ఊరి పరిశుభ్రత అందరి బాధ్యత అని, స్వచ్ఛతతోనే ఆరోగ్యకరమైన గ్రామాన్ని నిర్మించుకోవచ్చని ఈ సందర్భంగా వెలిచాల గ్రామ సర్పంచ్ వీర్ల నర్సింగావు తెలిపారు. కాలనీ పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. ఈ శ్రమదాన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కాలనీ పెద్దలతో పాటు స్థానిక యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**ఉత్సాహంగా టగ్ ఆఫ్ వార్ పోటీలు:**

శ్రమదాన కార్యక్రమం ముగిసిన అనంతరం స్థానిక మహిళలు, యువకులకు 'టగ్ ఆఫ్ వార్' (తాడు లాగుట) పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గ్రామస్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని సందడి చేశారు. ఊరి పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం కోరింది.